## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య, నోటు పుస్తకాలు విక్రయిస్తున్న నారాయణ స్కూల్

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 27:-** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నారాయణ స్కూల్ రూంలోని పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు, ఎంఇఓ ఎల్.బాలునాయక్‌చే స్వాధీనం చేయించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం నారాయణ స్కూల్ పాఠశాల ఆవరణలో ఎలాంటి అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఇష్టానుసారంగా వేలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఆ పాఠశాలకు చేరుకొని బుక్స్ రూమ్లో ఇష్టానుసారంగా అమ్ముతున్నారని చెప్పేసి ఆ బుక్స్ అన్ని బయటకు తీసి స్కూల్ ముందు పెట్టి ధర్నా నిర్వహించారు. వెంటనే స్థానిక ఎంఈఓ బాలు నాయక్ కు సమాచారం ఇచ్చి నారాయణ స్కూల్ పాఠశాల పాఠ్యపుస్తకాలను సీజ్ చేయించారు. ఒకపక్క విద్య హక్కు చట్టం అమలు చేయాలని చెప్తున్నా పాలకవర్గాలు పట్టించుకోని పరిస్థితి ఉంది విద్య మొత్తం వ్యాపారం చేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. మిర్యాలగూడలో అనేక ప్రైవేటు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం ఉంది తక్షణమే ఎంఈఓ చొరవ తీసుకొని వాటిని సీజ్ చేయవలసిందిగా ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ, మోహన్, సాయి, చరణ్, తరుణ్ పాల్గొన్నారు




## సుబ్బారెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ




**మిర్యాలగూడ నవభూమి, జూన్ 27:-** మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాలలో నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిల ఆశీర్వాదంతో సాధ్యమైందన్నారు. పేదవాడికి కూడు గూడు కావాలన్న కాంగ్రెస్ పార్టీతో సాధ్యపడుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ యమునా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రామ్ రెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, జెట్టి చంద్రయ్య, మంద సైదులు, గ్రామ కార్యదర్శి రేవతి, పోలే రవి, మట్టయ్య, కూరాకుల నాగరాజు, సత్యం, రామంజి వినయ్, సాగర్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 27** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పగడాల విజయలక్ష్మి అనారోగ్యంతో స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేస్తున్నా సందర్బంగా శుక్రవారం ఏర్పాటుచేసిన అభినందన సభలో 120 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. విద్యార్థులు మంచిగా క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అంతకు ముందు పదవీ విరమణ చేస్తున్న విజయలక్ష్మి రాజు దంపతులను పాఠశాల అధ్యాపక బృందం శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పసునూరు ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్ప లత, ఉపాధ్యాయులు హరిణి శ్రీ,, కళావతి, జ్యోతి, సంధ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయిస్తున్న నారాయణ స్కూల్ సీజ్

### పాఠ్య పుస్తకాలు స్వాధీనం చేసుకున్న ఎంఇఓ బాలునాయక్



**మిర్యాలగూడ నవభూమి** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నారాయణ హైస్కూల్ లో పుస్తకాలు అమ్ముతున్నారని విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పాఠశాలను మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ శుక్రవారం సందర్శించారు. నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్య పుస్తకాలు తదితర స్కూలు సామాగ్రి విక్రయిస్తున్నారని నిర్ధారణ చేసుకొని పాఠ్య, నోటు పుస్తకాలు, టైలు, బెల్టులు, ఐడి కార్డులున్న రూమును సీలుచేసినట్టు ఆయన తెలిపారు. పాఠశాల యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసానని తెలిపారు.

## జీతాల కోసం ఎదురుచూస్తున్న పారిశుద్ధ కార్మికులు

**చిన్నంబావి జూన్ 27 నవభూమి ప్రతినిధి** చిన్నంబావి మండలం లోని 17 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ కార్మికులగా పనిచేస్తున్న కార్మికులకు గత మూడు నెలల నుంచి జీతాలు అందక కుటుంబలు నడవడానికి ఆధారం లేక అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని గత పాలకుల హయాంలో జీతాలు సరిగా అందుతు ఉండేవి కానీ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత జీతాలు అందక మనోవేదనకు గురవుతున్న మని పారిశుధ్య కార్మికులను తమ బాధను వెలిబుచ్చడం జరిగింది ప్రభుత్వం ఆదుకోవాలని వీలైనంత త్వరగా తమకు జీతాలు అందించి తమ కుటుంబలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్న పరిశుద్ధ కార్మికులు



### విధులకు హాజరుకాని

# హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

- మరుగుదొడ్లను స్టోర్ రూములుగా మార్చిన వార్డెన్
- ప్రైవేటు వారితో పని చేస్తున్న కామాటి





**గరిడేపల్లి నవభూమి:** ప్రభుత్వం "అందరూ చదవాలి, అందరూ ఎదగాలి" అనే నినాదంతో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందని చెప్పుకుంటున్న వేళ... షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హాస్టల్ల దుస్థితి మాత్రం ఆ మాటలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. మండలంలోని గడ్డిపల్లి లో గల బాలుర వసతి గృహం పరిస్థితి చూస్తే ఎవరికైనా వేదన కలగకమానదు.అక్కడి విద్యార్థులకు కనీస వసతులు లేవు. టాయిలెట్లు ఉన్నా వాటిలో పాత సామాన్లు నింపి గదుల్లా మార్చేశారు. రూములు శుభ్రంగా లేక పిల్లలు వరండాల్లో పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.అత్యంత విచారకరం ఏమంటే... హాస్టల్‌కు కేటాయించిన వార్డెన్ వారానికి ఒక్కసారి మాత్రమే వచ్చి పోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. వార్డెన్ అసలు గడ్డిపల్లి లో ఉండకపోవడం గమనార్హం. హాస్టల్ బాధ్యత మొత్తం ఒక్క వాచ్‌మన్‌పైనే ఉంది. పిల్లలు వదిలేయబడ్డట్టే జీవించాల్సిన పరిస్థితి.



ఇది ప్రభుత్వ అనాసక్తతకు?విజ్ఞానానికి నిదర్శనం కాదు అంటే మరేదిది? హాస్టల్లో కామాటిగా ప్రభుత్వ ఉద్యోగ చేస్తున్న నాగమణి విధులకు హాజరు కాకుండా గత కొంతకాలంగా ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ ఇస్తూ వెట్టి చాకిరి చేస్తున్న ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నామని చెబుతోంది. అయితే ఆ నిధులు ఎక్కడ వాడుతున్నారన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. పేపర్ల మీద వసతుల వివరాలు వ్రాసి పంపడమే తప్ప, నిజ జీవితంలో మాత్రం పిల్లలకు అందని ద్రాక్షలా మిగిలాయి.వెంటనే హాస్టల్‌ను సందర్శించి, పరిస్థితులను సమీక్షించి బాధ్యతల నుండి తప్పిస్తున్న వార్డెన్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండల ప్రజలు కోరుతున్నారు

### దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం

# ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**మహదేవపూర్, జూన్ 27 నవభూమి** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు.అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం



**చేవెళ్ల, ప్రతినిధి, జూన్ 27 నవభూమి :**ప్రభుత్వం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా భవన నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చేవెళ్ల తహసీల్దార్ ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వం స్థలాలను, భూములను కబ్జాచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక జారిచేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం నాంచేరి రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ లో సర్వేనెంబర్ 56 లో ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సుమారు 2-20 ఎకరాల స్థలంలో స్థానికులు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమించుకొని ఇల్లు నిర్మిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో క్రిష్ణయ్య అక్రమంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం పోలీస్ శాఖ తో కలిసి జేసీబీ తో కూల్చివేశారు . ఈ కూల్చివేతలతో 2-20 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాదినం చేసుకున్నట్టు ఎమ్మార్వో క్రిష్ణయ్య తెలిపారు. ఈ కూల్చివేతలో వెన్యూ అధికారులతోపాటు పోలీసులు సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్ఐ సంతోష్ రెడ్డి , రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ లు చంద్రమోహన్, పవన్ కుమార్ , సిబ్బంది నర్సింహులు, ప్రకాష్, ఆంజనేయులు, రవీందర్ లు ఉన్నారు. ఈ సందర్బంగా ఎమ్మార్వో క్రిష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే ఎవరిని ఉపేక్షించబోమని, ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





## కట్ట మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణ ప్రత్యేక పూజలు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 27** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో చెరువు కట్ట విస్తరణలో భాగంగా కట్టమైసమ్మ దేవాలయం పునర్నిర్మాణం చేపట్టాల్సిన నేపథ్యంలో ఆలయ కమిటీ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పునర్నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామం లో ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోట రజిత రాజు,ఉపాధ్యక్షులు నల్ల నాగేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్, సహాయ కార్యదర్శి లు గోరుగంటి బాలయ్య, సంకు నరసింహ, కోశాధికారులు కొమ్మ చంద్రయ్య, వంగూరి సైదులు,గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, పోతగల దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు గుణిగంటి మల్లేష్ గౌడ్, గౌరవ సభ్యులు బాల్ రెడ్డి, సొల్లు లింగయ్య, పెద్దల యాదయ్య, కొమ్ము ఉశయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజ్, పిఎం విశ్వకర్మ యూనిట్లను పరిశీలించిన మెప్మా పిడి కోటేశ్వరరావు







**మిర్యాలగూడ నవభూమి, జూన్ 27:-** మిర్యాలగూడ మున్సిపాలిటీ పట్టణ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం విభాగంలో మహిళా సంఘాలలో బ్యాంకు లింకేజీ, పీఎం విశ్వకర్మ రుణాలు తీసుకొని యూనిట్ ఏర్పాటు చేసుకున్న వారి వద్దకు వెళ్లి పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా) నల్లగొండ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులపై వారి షాపు పేరు వారి బ్రాండ్ ఉండే విధంగా స్టిక్కర్స్, ప్యాకింగ్ అమర్చుకోవాలన్నారు. ఇదేవిధంగా ఇంకా యూనిట్ బలోపేతం కావడానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇంకా నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇప్పించి సంఘాల బలోపేతానికి రుణాలందించి సహాయపడతానని తెలిపారు.కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓ వెంకటేశ్వర్లు సతీష్ , సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మురళీ కృష్ణ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం కృషి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 27 :** మచ్చ బొల్లారం డివిజన్ మురళీకృష్ణ ఎన్క్లేవ్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పార్క్ అభివృద్ధి పనుల లో భాగంగా బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పార్కులో బోర్వెల్ పైప్ లైన్ గ్రీనరీ పాత్ వేస్ బెంచెస్ మొదలగు సమకూర్చారని తెలియపరిచారు కాలనీ సమస్యలపై కూడా సామరస్యంగా విని మౌలిక వసతులు కల్పించుట తన కర్తవ్యం గా భావిస్తానని ఆయన చెప్పడం జరిగింది డ్రైనేజీ సమస్యలు అంతర్గత రోడ్లపై కూడా అవగాహన గావించారు కాలనీవాసులు మహేందర్ రెడ్డి భూపతిరెడ్డి సంతోష్ సతీష్ రెడ్డి దిలీప్ చంద్రశేఖర రావు నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కొండల్ రెడ్డి దేవేందర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## వివరాలు తెలియకుండా అరెస్టు చేయడం బాధాకరం

**కాటారం,జూన్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసులు అసలు వివరాలు తెలుసుకోకుండా గ్రామ పంచాయతీ కారోబార్ లను అరెస్ట్ చేయడం సరి కాదని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ దోమల శ్రీనివాస్ అన్నాడు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆదేశాలు లేనప్పటికీ,ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది పెట్టడం లేదని రాష్ట్ర యూనియన్ కన్వీనర్ దోమల శ్రీనివాస్ పేర్కొన్నాడు.గురువారం అర్ధరాత్రి గ్రామ పంచాయతీ కారోబర్లను అరెస్టులు చేయడం బాధాకరమని అన్నాడు. సిఐటియు యూనియన్ వాళ్లు హైదరాబాద్ లోని కమిషనర్ ముట్టడి కొరకు వెళ్తే పోలీసులు వివరాలు తెలుసుకోకుండా కారోబర్లను ముందస్తు అరెస్టులు చేసి ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని ఆయన పేర్కొన్నాడు.కనీసం మంచినీళ్లు, భోజనం లేకుండా వదిలి పెట్టడం బాధాకరమని కారోబర్ మెండ మల్లికార్జున రావు ఆవేదన వ్యక్తం చేశాడు.అరెస్ట్ అయిన వారిలో దోమల శ్రీనివాస్ వెంట యూనియన్ సభ్యులు మెండ మల్లికార్జున్ రావు,చిట్యాల శశికుమార్,బోర్లకుంట రవి, ఆత్కూరి రవి,కొండయ్య తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### గారెపల్లి అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమీక్ష సమావేశం





**కాటారం,జూన్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున కాటారం మండల సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి,జిల్లా పరిశీలకులు లింగాజి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాటారం మండలానికి చెందిన మండల అధ్యక్షుల,గ్రామ శాఖ అధ్యక్షుల,నామినేటెడ్ పదవుల ఆశా వాహుల నుండి మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా పరిశీలకులు లింగాజి లు దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పిసీసీ దాకా కార్య వర్గాలను ఏర్పాటు చేసి,పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్త శుద్ధితో పనిచేయాలని పార్టీ నాయకులకు సూచించారు.త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగ బోతున్నాయని,వేల మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని మంత్రి శ్రీధర్ బాబు కార్యకర్తలకు,పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 27(నవభూమి)**పెన్ పహాడ్ మండలంలోని అనిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నెని కోటేశ్వరరావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, గడ్డం మదన్ మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

### ఎంపీ మల్లురవి,ఎమ్మెల్యేలు కసిరెడ్డి,వంశీకృష్ణ

**కల్వకుర్తి,జూన్ 27,నవభూమిన్యూస్:-**34 కోట్ల 70 లక్షల రూపాయల విలువైన బీటి బ్రిడ్జిలకు ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణ రెడ్డిఎంపీ డాక్టర్ మల్లు రవి,మరియు అచ్చంపేట ఎమ్మెల్యేడాక్టర్ వంశీకృష్ణశంకుస్థాపన చేశారు.చాంద్రాయణపల్లి వద్ద చారకొండ నుండి చాంద్రాయణపల్లి వరకు 4.50 కోట్లతో నిర్మించే బిటి రోడ్డుకు,చాంద్రాయణ పల్లి,గోకారం,తుర్కలపల్లి,మద్యలో 4.60 కోట్లతో నిర్మించే బ్రిడ్జికి,జెపినగర్ నుండి పొల్కంపల్లి వరకు జంఘారెడ్డిపల్లి తిమ్మరాశిపల్లి మీదుగా 25.60 కోట్లతో నిర్మించే బీటి రోడ్డుకు మరియు ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో షట్టర్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి,చారకొండ,వెల్దండ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక
- మర్రిపెల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**కాటారం,జూన్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధి లోని మర్రిపెల్లి గ్రామంలో శుక్రవారం రోజున కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ఉచిత జ్వర పరీక్షలు నిర్వహించి,అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు.వర్షాకాలంసమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా మండలం లోని అన్ని గ్రామాల లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి,ప్రజలకు అవగాహన కల్పించడం జరుగు తుందని డాక్టర్.మౌనిక తెలిపారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు తీసు కోవాలని,ఇంటి పరిసరాల్లో నీటి గుంతలు ఉన్నచో వెంటనే పూడ్చి వేయాలని,ఇంటిలో కూలర్ వాడి నట్లయితే కూలర్ లో ఉన్న నీటిని ఎప్పటి కప్పుడు తీసి శుభ్ర పరుచు కోవాలని,ఇంటి ఆవరణలో త్రాగిన కొబ్బరి బొండాలు పడెయ్యద్దని,ఇంటి చుట్టూ నీటి గుంతలు ఉన్నచో పూడ్చేయాలని లేకుంటే అందులో దోమలు పుట్టి పెరుగుతాయని, గ్రామాల్లో ఇండ్లలో ఉండే రోళ్లను ఎప్పటికప్పుడు వాడిన వెంటనే శుభ్ర పరుచు కోవాలని,వాడుకునే నీటి పాత్రల పైన మూతలు ఉంచాలని,తినే ఆహారం వేడి వేడిగా తినాలని,వర్షాకాలంలో త్రాగే నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలు,గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని లేకుంటే దోమలు వ్యాపించి డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా,టైఫాయిడ్,కలరా లాంటి వ్యాధులు ప్రబలుతాయని తెలియజేసారు.జ్వరం రాగానే ఆశా కార్యకర్తను గాని,ఆరోగ్య కార్యకర్తలను గాని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సందర్శించాలని





తెలిపారు.జ్వరానికి సంబంధించిన అన్ని రకాల రక్త పరీక్షలు ప్రతిరోజూ ఆరోగ్య కేంద్రం లో ఉచితంగానే చేయబడు తాయని,ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శుక్రవారం సందర్భంగా గ్రామంలో డ్రై డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏంఎల్ఎచ్పి డాక్టర్ తిరుపతి రెడ్డి,ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.స్వామి,హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, టి.సమ్మయ్య,ఏఎన్ఎం సుజాత,ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంబించిన ఎమ్మెల్యే

- మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ** గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శ్రీ శివ పార్వతి మహిళా సంఘంలోని ఇద్దరు సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..మహిళల సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలవాలి అన్నారు.ఉత్సాహంగా ఉండే మహిళలకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ద్వారా మహిళలకు ఆర్థిక ప్రగతి ఏర్పడుతోందన్నారు.మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతూ,స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తోందని,ఈ రుణాలతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు,ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ యూనిట్ లకు ఏర్పాటు కి సహకారం అందిస్తుందన్నారు.క్యాంటీన్ లో తయారుచేసే భోజనం నాణ్యత తో పాటు రుచికరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,జిల్లా కలెక్టర్ కలిసి క్యాంటీన్ లో టిఫిన్ చేసి,రుచికరంగా ఉందని తారాల అనిత, తారాల అనిత కుటుంబానికి చెందిన తోడికోడళ్ళు నిర్వాహకురాళ్ల ను అభినందించారు .ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ వసంతా,సెర్ప్ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని







కుమార్ స్వామి,ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఎండి మదార్,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు,ఎస్సి సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియ భాస్కర్ నాయక్,మండల సీనియర్ నాయకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి జేర్కొని రాజు ఆర్థిక సాయం

- మరోసారి గొప్ప మనస్సు చాటుకున్న యువనేత

**ఇబ్రహీంపట్నం, జూన్ 27 (నవభూమి ప్రతినిధి):** అరుదైన గులియన్ బారే సింద్రోమ్ కండరాల బలహీనతతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఆర్థిక సాయం అందించి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జేర్కొని రాజు మరో సారి గొప్ప మనస్సు చాటుకున్నారు. తన దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమున్న అభాగ్యులకు ఆర్థిక సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి చెందిన చింతకింద నర్సింహ కుమార్తె తొమ్మిదేళ్ళ హర్షిత అరుదైన గులియన్ బారే సింద్రోమ్ వ్యాధితో బాధపడుతోంది. చిన్నారిని శుక్రవారం పరామర్శించిన జేర్కొని రాజు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆందోళన చెందవద్దని, అండగా ఉంటానని చిన్నారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. తొమ్మిదేళ్ల చిన్నారికి అరుదైన వ్యాధి సోకడం తనను కలచివేసిందని చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటున్నట్లు తెలిపారు.



భవిష్యత్తులను హర్షిత కుటుంబానికి సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. తమ కుమార్తె వ్యాధి గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం చేసిన జేర్కొని రాజుకు హర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేర్కొని విరేష్, నూకల అశోక్ కుమార్, నేనావత్ జలేందర్, నేనావత్ సతీష్ నాయక్, బంకుల కిశోర్, ప్రసాద్ గౌడ్, వాలేశెట్టి సాయి కుమార్, బుద్ది శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధివేగవంతంగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు)పింకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి** ముందిపర్ అభివృద్ధి వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ మున్సిపల్కార్యాలయాన్ని సందర్శించి కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి టౌన్ ప్లానింగ్ ఎల్ఆర్ఎస్ రెవెన్యూ శానిటేషన్ ,ఇంజనీరింగ్ పనుల





అభివృద్ధిని సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,బిల్డింగ్ అనుమతులు వేగవంతంగా జారీ చేయాలని నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు.శానిటేషన్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతంతో నివేదికలను అంద జేయాలన్నారు.అదే విధంగా రెవిన్యూ శాఖ అధికారులు మ్యుటేషన్లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డిఈ రాజ్ కుమార్,టౌన్ ప్లానింగ్ అధికారిణి ప్రశాంతి, శానిటరి ఇన్స్పెక్టర్ గోపయ్య ఆర్వోలు బాబు, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి







**పాలకుర్తి నవభూమి జూన్ 27** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని మైదం చెరువు తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి చేరారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా, పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఒక్కరికి కాదు, ప్రతి కార్యకర్తకు ఓ వేదిక.పాత, కొత్త అన్న తేడా లేకుండా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుంది. ప్రజలకు సేవ చేసే ధ్యేయంతో మీరు పనిచేస్తే, పార్టీ అండగా నిలుస్తుంది అని తెలిపారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను మేం కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మీపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత.ప్రజలతో మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలను అందరికీ చేరవేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశీ దారు పట్టివేత

**వాంకిడి జూన్ 27** మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న దేశీదారు శుక్రవారం మధ్యాహ్నం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి బస్ స్టాండ్ వద్ద ఏఎస్సై పోశెట్టి పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సులో తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 250 దేశిదారు (90%మీ%) సీసాలను గుర్తించి పట్టుకున్నారు. మార్కెట్లో దేశిదారు మద్యం బాటిల్స్ విలువ సుమారు రూ.12,500 విలువ ఉంటుందని తెలిపారు.గడ్చిరోలి జిల్లా సిరోంచకు చెందిన మరగోని కృష్ణామూర్తి గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జర్నలిస్టుల రిలే దీక్షలు మూడవ రోజు సంపూర్ణంగా మద్దతు తెలిపిన బిజెపి పార్టీ నేత ఎల్లేని

### మంత్రి జూపల్లి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి,,,

### బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు,




**వీపనగండ్ల జూన్ 28 నవభూమి** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు మూడవ రోజు సంపూర్ణంగా మద్దతు తెలిపిన బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు,జర్నలిస్టులకు న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలి నాగర్ కర్నూల్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గం పర్వతాలు, విలేకరుల సమస్యలు పరిష్కరించుకుంటే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం బుడగ జంగాల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షులు నరసింహ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు మూడవ రోజు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ కొనసాగించారు దీక్షలలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,,, జర్నలిస్టులు సమాజంలో నాలుగు స్తంభాలలో ఒక స్తంభమై జర్నలిస్టులకు అవమానాలు అసమానతలు ఎదురవుతున్నాయని జర్నలిస్టులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని వారి డిమాండ్లు 100% న్యాయమైనవి మంత్రిగా ఉన్న జూపల్లి వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, రమణ, కారంగి గోవిందు సురేందర్ మల్లేష్, స్వాములు పారుశరాముడు, వెంకట రాములు,రాము, శివ, తదితరులు రిలే దీక్షలో కూర్చున్నారు.

